మ్మలు కదలసాగాయి. అయితే ఆమె కళ్ళు వాటినే చూస్తున్నా మనస్సు అక్కడ లేదు.

జహీరా వేళ్ళు కంప్యూటర్ బటన్‌మీద నర్తిస్తున్నాయ్.. నిర్లిప్తంగా.

మరుక్షణం... ఆ వేతుల కదలికల కనుగుణంగా కంప్యూటర్‌లో ఇమేజెస్ మారిపొయ్యాయి.

యధాలాపంగా కంప్యూటర్ స్క్రీన్ కేసి చూసిన జహీరా అప్పుడు ఉలిక్కిపడింది హఠాత్తుగా.

కారణం... కంప్యూటర్ స్క్రీన్‌మీద పాక్ ప్రెసిడెంట్ అబ్దుల్‌గాస్, సర్వసేనాని రసూల్‌ఖాన్ పాక్ గూఢచారి ఏజంట్ **XYZ** ఏదో ముఖ్య విషయాన్ని గురించి చర్చించుకుంటున్నారు.

జహీరాలో కొద్దిపాటి ఆసక్తి.. ఉద్వేగం, వాళ్ళు ఏం మాట్లాడుకుంటున్నారో వినాలన్న కుతూహలం.

మరుక్షణం ఆమె వేలు కదిలి కంప్యూటర్ వాల్యూమ్ బటన్‌ని రెయిజ్ చేసింది.

వెంటనే ఆ గదిలో వారి మాటలు ప్రతిధ్వనించసాగాయి.

"మిస్టర్ ఖాన్! ఇండియా వెళ్ళిన జహీరా తన పని ముగించుకొని వస్తుందంటారా?" పాక్ ప్రెసిడెంట్ అబ్దుల్‌గాస్ కంఠం అది.

"తప్పక సాధిస్తుంది ప్రెసిడెంట్ జీ! ఆమె ప్రపంచంలోనే అత్యుత్తమ నటి! ఆమె ఈ పనిని తప్పక సాధిస్తుందని నాకు ఎంతో నమ్మకంగా వుంది..."

"వెరీగుడ్! ఆమె ఆ పని సాధిస్తే చాలు... ఇండియాని మనం గడగడలాడించొచ్చు. ఇండియాని గుప్పిటిలో తీసుకోవచ్చు. దాంతో మన దేశప్రజలు తమ సమస్యల్ని మర్చిపోతారు. ఫలితం... మన పదవికి ఇంకా కొన్నాళ్ళ వరకూ ఢోకా వుండదు..." పకపకా నవ్వు అబ్దుల్‌గాస్‌లో.

"ఒకే అదంతా బాగానే వుంది! మరి మన పని పూర్తయ్యాక జహీరాని ఏం చేద్దాం?"

"దటీజ్ సింపుల్! పనయ్యాక జహీరాని కూడా సఫా చేస్తాం. ఆమెవల్ల మనకెప్పటికైనా ప్రమాదం రావచ్చు! సో... జహీరా పాక్‌లో అడుగుపెట్టిన మరుక్షణమే పైకి వెళ్ళిపోతుంది..." పాక్ సర్వసేనాని రసూల్‌ఖాన్ కంఠం.

.. జహీరాలో లక్ష ఓల్టుల షాక్...! 'మైగాడ్! ఎంత నమ్మకద్రోహులు... తమ స్వంత ప్రయోజనాలకోసం తనని వాడుకున్నారు. బలిపెట్టారు. అసలు వారికోసం తాను ఎంత కష్టపడింది, ఎన్ని తిప్పలు పడింది, ఎన్ని అడ్డంకుల్ని ఎదుర్కొంది, ఎన్నోరాత్రులు నిద్రపోకుండా ఈ నాటకానికి రిహార్సల్స్ వేసింది. శరీరంలో రక్తమాంసాలు చిట్లిపోయేలా శ్రమించింది. ఎంతోమంది కొత్త వ్యక్తుల మధ్య మెలిగింది.

వేల వేల జనం మధ్య భయపడకుండా ఉపన్యాసాలు ఇచ్చింది. ఆఖరికి ప్రధాని మహంతితో శారీరక సంబంధం కూడా పెట్టుకుని అణురహస్యాన్ని సంగ్రహించింది. అలాంటిది తమకోసం ఇంత చేసిన తనని మట్టుపెడతారా? మైగాడ్, వీళ్ళు ఏరుదాటి తెప్ప తెగలేసే కప్పలు... పసిరిక పాములు... ఊసరివెల్లులు... ప్రపంచంలో ఇంతకంటే అన్యాయం వుంటుందా?

ఆమె అలా ఆలోచిస్తూండగానే ఆ గది తలుపులు తెరుచుకున్న చప్పుడయింది.

మరుక్షణం జహీరా మెరుపువేగంతో కంప్యూటర్‌ని ఆఫ్ చేసి, లేచి నిలబడింది.

(వచ్చేవారం 'బ్లాస్ట్' అయ్యే డైనమైట్ కోసం కాచుకోండి)

---

### జరిగిన కథ

(భారతదేశం నుండి రక్షణ రహస్యాల్ని సంగ్రహించడం కోసం ఓ మాస్టర్ ప్లాన్ వేస్తాడు పాక్ సర్వసేనాని రసూల్‌ఖాన్. దాని ప్రకారం భారత ప్రధాని మహంతి భార్య 'మనస్విత'ని కిడ్నాప్ చేసి, ఆ స్థానంలో ఆమె కవల జహీరాని ప్రవేశపెడ్తాడు. ఫలితంగా జహీరా భారతప్రధాని నివాసంలో అడుగుపెట్టి అణురహస్యాన్ని తెలుసుకుంటుంది. అయితే ఈలోపు పాక్‌లో వున్న మనస్విత తప్పించుకుంటుంది. ఇదిలా వుండగా, ఓ రోజు ప్రధాని నివాసంలో మనస్విత డైరీని చూస్తుంది జహీరా. తాను సుప్రీమ్ హీరోయిన్‌గా వెలామణీ కావడానికి అసలు కారకురాలు తన చెల్లెలు మనస్వితనేనన్న విషయం ఆమెలో దిగ్భ్రాంతిని నింపుతుంది. ఆ తర్వాత...)

---

## మళ్ళింపు

ముఖ్యమంత్రి ఛైర్‌లో కూర్చుని దీర్ఘంగా ఆలోచిస్తున్నాడు. రేపటి నుంచి కిరోసిన్ ధర లీటరు ఒక్కింటికి రెండ్రూపాయలైనా పెంచాలి. ఈ రేటుకు ప్రజలు చాలా ఇబ్బంది పడ్తారు. ఈ రేటుకు నిరసన వ్యక్తం చేస్తారు. ప్రజల్ని ఎలా దారికి తెచ్చుకోవాలి .........

— — —

ఎప్పుడూ గ్రుద్దులాడుకునే వీధి కుళాయి దగ్గర ఎవరూ గ్రుద్దులాడుకోవడం లేదు.

అందరూ ఒక విషయం గూర్చే మాట్లాడుకుంటున్నారు. 'పిల్లల్ని తీసుకెళ్ళి పోతున్నారట.' మొన్న సాయంకాలం అనసూయమ్మత్తగారి పిల్లోడ్ని తీసుకెళ్ళి పోయారట. ఎలాగో బయటపడి నిన్న సాయంత్రం ఇల్లు చేరాడు" అంది ఒక ముత్తైదువు. అందరూ వంతుపాడారు.

సినిమాలు గూర్చి చర్చించుకునే పాన్ షాపు దగ్గర సినిమాల గూర్చి మాట్లాడుకోవడం మానేశారు. పిల్లల్ని తీసుకెళ్ళి పోతున్నారట. "నాలుగు రోజుల క్రితం రాఘవరావు గారి అబ్బాయిని తీసుకెళ్ళిపోయారట. కొత్తవలస జంక్షన్‌లో కారాపి పాన్‌షాపు దగ్గర కెళ్ళితే ఆ అబ్బాయి తప్పించుకుని ఏదో లారీ దొరికితే వచ్చేశాడట."

కాలేజీలో అమ్మాయిలు అబ్బాయిల్తో తిరగడం లేదు......

ఆడవాళ్ళు, మగవాళ్ళు బాగా పరిచయం ఉంటేకానీ! ఎవరితోనూ మాట్లాడటం లేదు.

రేషన్ డిపో దగ్గర... రోడ్డు కూడళ్లలోనూ... కలిసి నడుస్తున్న జనం... ఎదురుపడుతున్న జనం... స్నేహితులు... బంధువులు.........

అందరూ ఈ విషయం గూర్చే మాట్లాడుకుంటున్నారు. ఇదొక సమస్యగా తయారయింది.

నెలరోజులు గడిచిపోయాయి.

హఠాత్తుగా ఆగినట్టు పిల్లల్నెత్తుకెళ్ళడాలు ఆగిపోయాయి.

— — —

పెంచిన కిరోసిన్ రేటును ప్రజలు మరిచిపోయి అలవాటు పడేలా పిల్లల సమస్యని సృష్టించి విజయగర్వంతో నవ్వుకుంటున్నాడు ముఖ్యమంత్రి.

— ఉండవిల్లి మల్లి రునరావు.

Edited Printed and Published by *D. BHEEM REDDY* for Kakatiya Publications, 5-8-55/A, Nampally Station Road, Hyderabad-500 001, Phone: 201181. Madras Office: 149, Hobibullah Road, Plot No: 7, T.Nagar, Madras-600 017, Phone:8252940, Printed at *M/s CARD BOX COMPANY*, Offset Printers, Nampally Station Road, Hyderabad-500 001, Phone: 201718.